05ATP27_05ATP27.qxd 17-09-2023 PM 10:30 Page 1



# ప్రధాని నరేంద్రమోదీ 74వ పుట్టిన రోజు వేడుకలు



ప్రధాని నరేంద్రమోదీ 74వ పుట్టినరోజువేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**రామగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్రమోదీ 74వ పుట్టినరోజు సందర్భంగా కొల్హాపురి గుడి పేరూరు గ్రామం రామగిరి మండలంలో ఆదివారం కార్మికుల చేతివృత్తులు వారు వివిధ వర్గాల ప్రజలమధ్య మోడి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. అలాగే ఆదివారం విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు కన్వీనర్ జీలకర్ర ఆంజినేయులు, సత్యసాయిజిల్లా ఓబిసి కార్యదర్శి కోళ్ల రామ్మూర్తి, కనగానపల్లి బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి, రామగిరి మండల కన్వీనర్ శ్రీనాథ్, ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.శివ, పేరూరు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# సాగు భూముల్లో పేదల వ్యవసాయ పనులు

- అభ్యంతరాలు తెలిపిన రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం
- ప్రాణాలైనా వదులుకుంటాం భూములు వదులుకోం
- పేదలు సాగులో ఉన్న పేదలకు అసైన్‌మెంట్ చేయాలి
- వ్యకాసం డిమాండ్



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదల సాగు చేస్తున్న దృశ్యం

**రొద్దం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు సాగు చేసుకుంటున్న భూములలో భూముల సాధన కమిటీ అధ్యక్షతన 4 ట్రాక్టర్లతో పొలాలు దుక్కి దున్ని రాగులు, ఉలవలు వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు భూ పోరాట ప్రదేశానికి చేరుకుని వ్యవసాయ పనులు చేస్తున్న పేదలకు అభ్యంతరాలు తెలుపుతూ పనులు ఆపాలని కోరారు. జోక్యం చేసుకున్న వ్యవసాయకార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ.. ఎందుకు ఆపాలని, దశాబ్దాలు తరబడి పేదలు సాగులో ఉన్నారు. ఈ భూములపై పేదలకు సర్వహక్కులు ఉన్నాయి. ఈ భూముల్ని ఎవరికీ కట్టబెట్టడానికి పూనుకున్నారని ప్రశ్నించారు. అధికారులను, పాలకులను మధ్య పెట్టి సమాజ సంపద రూపంలో కోట్ల రూపాయలు దొంగలిస్తున్న వారిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు పేదలకు అసైన్‌మెంట్ చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకుని పేదల విశ్వాసం పొందాలని కోరారు. అనంతరం సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ.. పేదల అభివృద్ధి ముసుగులో వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు దురాక్రమణకు పాల్పడుతున్న టింక్టు సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప, భూమిలేని నిరుపేద సాగుదారులు అనిత, రామాంజమ్మ, నరసింహప్ప, బాలు, సుబ్రహ్మణ్యంతోపాటు 100 మంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ప్రతిమలు ఉచితంగా పంపిణీ



మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్న రంగారెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

వందలా మందికి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా ప్రజలకు అందేసి పుట్టపర్తిలోని బీడుపల్లి రంగారెడ్డి పర్యావరణంపై తనకున్న ప్రేమను చాటుకున్నారు. ఆదివారం పుట్టపర్తి హనుమాన్ సర్కిల్ వద్ద సుమారు 300లకు పైగా మట్టి వినాయక ప్రతిమలను, పూజ సామాగ్రిని ప్రజలకు ఆయన చితంగా అందజేశారు. భగవాన్ సత్యసాయి బాబా అవతరలించిన పవిత్ర పుణ్యక్షేత్రం పుట్టపర్తిలో వినాయక చవితి వేడుకలను పర్యావరణాన్ని కాపాడుకుంటూ ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. గత నాలుగేళ్ళుగా వినాయక ప్రతిమలను తన సొంత ఖర్చులతో పంపిణీ చేయడం ద్వారా తనకు పర్యావరణంపై ఉన్న తాపత్రయంను చాటుకుంటున్నారు పుట్టపర్తి అర్బన్ వైసిపి కన్వీనర్ బీడుపల్లి రంగారెడ్డి. తనకున్నంతలో ప్రతి నిత్యం పేదలకు అవసరం రిత్యా ఆశ్రయించే వారికి తన వంతు సహాయ సహకాయాలు అందిస్తున్నట్లు తెలియజేశారు.

# 17 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



జిల్లా స్థాయి ఎంపికైన విద్యార్థులతో పిడి మాధవరాజు

**కనగానపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఈనెల 15, 16 తేదీల్లో ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో కనగానపల్లి మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు 17 మంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లుమోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవికిరణ్, వ్యాయామ ఉపాధ్యాయుడు మాధవరాజు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఆటల పోటీల్లో కబడ్డీ అండర్ 14, 17 బాలుర, బాలికల విభాగంలో హరి, రాఘవ, అశోక్, వర్ధన్, రేవంత్, హర్ష, కార్తిక్, సాయిభార్గవి, ముని ్న, రేఖ, నవదీక్ష, నర్మద కోకోపోటీలో యశ్వంత్ నాయక్ షటిల్ బ్యాడ్మింటన్‌లో వరలక్ష్మి 200 మీటర్స్ రన్నింగ్‌లో రేవంత్ మొదటి స్థాయి 400 మీటర్స్ రన్నింగ్‌లో మొదటి స్థానం అశోక వర్ధన్ పార్ట్ ఫుడ్‌లో అశోకవర్ధన్, నందకుమార్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానంలో రేవంత్ నియోజకవర్గ స్థాయిలో ఈ విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో జిల్లా స్థాయి పోటీలకు మీరంతా ఎంపికయ్యారని వారు తెలిపారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలసిన కొత్తకోట సోమశేఖర్ రెడ్డి



మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డితో చర్చిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

**కొత్తచెరువు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్‌సిపి రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దరెడ్డి రామచంద్రారెడ్డిని రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, యువనాయకులు చక్రధర్ రెడ్డిలు ఆదివారం తిరుపతిలోని ఆయన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గ పరిస్థితులపైన సుదీర్ఘంగాచర్చించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఇటీవలె సోమశేఖర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని వైఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్‌టోర్నీ ప్రారంభించడం జరిగిందని, ఈ క్రికెట్ పోటీలలో యువత పెద్దఎత్తున పాల్గొని క్రీడా స్ఫూర్తి చాటుకుంటున్నట్లు తెలిపారు. మంత్రిని క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌కు రావాలని ఆహ్వానించడం జరిగిందని, ఆయన దీనికి స్పందించి తప్పకుండా వస్తానని సానుకూలంగా స్పందించారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ బలోపేతం కోసం వరుసగా గ్రామాల్లో పర్యటన నిర్వహిస్తున్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలౌతున్న తీరు, ప్రజల్లో పార్టీకి ఉన్న అనుకూల, ప్రతికూల అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ ్ళడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాల్లో ఎటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకే ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రెండవ సారి ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డినే రావాలని కోరుకుంటున్నట్లు తెలియజేయడం జరిగిందన్నారు. ఇటీవల తనకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక ఓ ప్రజా ప్రతినిధి నిత్యం బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాడని, సదరు ప్రజా ప్రతినిధి తీరు పట్ల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు.

# కృతజ్ఞతా ప్రవాహం

-ఘనంగా సిమ్స్ నర్సింగ్ కళాశాల 15వ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో సత్యసాయి మహాసమాధి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

తమకు విద్యాబుద్ధులు ప్రసాదించిన భగవాన్ సత్యసాయి బాబాకు కృతజ్ఞతా ప్రవాహనం భక్తి రంజని కార్యక్రమంను విద్యార్థినీలు నిర్వహించారు. ఆదివారం పుట్టపర్తిప్రశాంతినిలయం సాయికుల్వంత్ సభామందిరంలో బెంగుళూరు వైట్‌ఫీల్డ్ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు వివిధ ఆధ్యాత్మిక సంగీత విభావరి



సిమ్స్ బెంగుళూరు నర్సింగ్ కళాశాల విద్యార్థినిల సంగీత కచేరి

కృతజ్ఞతా పూర్వక ప్రసంగ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీసత్యసాయి ఇనిస్ట్యూట్ ఆఫ్ హయ్యర్ మెడికల్ సైన్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అండ్ అలైడ్ హెల్త్ సైన్సెస్ 15 వ వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. 2008 సెప్టెంబర్ 1న భగవాన్‌సత్యసాయిబాబా ఈ నర్సింగ్‌కళాశాలను ప్రారంభించారు. సిమ్స్ వైట్ ఫీల్డ్ డైరెక్టర్ డాక్టర్ సుందరేష్, అనుభవాలు, విశేషాలు, కవితలతోకూడిన 'సాయి కే సాత్' అనే సావనీర్‌ను శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ చేతుల మీదుగా విడుదల చేశారు.

# చంద్రబాబునాయుడి అరెస్టుకు నిరసనగా బళ్లారిలో కదం తొక్కిన ఆంధ్రులు

**బళ్లారి, సెప్టెంబర్17, ప్రభాతవార్త ;**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా బళ్లారి నగరంలో ఆదివారంనాడు తెలుగు ప్రజలు కదం తొక్కారు. సీబీఎన్‌తో మేము.... అనే నినాదంతో కూడిన ప్లకార్డులు చేతబట్టి నగరంలో తెలుగుప్రజలు, ఎన్టీఆర్ అభిమానులు భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. నగరంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బళ్లారికి చేరుకున్న టీడీపీ పార్టీ అభిమానులు, చంద్రబాబునాయుడు, ఎన్టీఆర్‌ల వీరాభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ చంద్రబాబునాయుడు అరెస్టు ఖండనీయమని, ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ద్వేషపూరిత రాజకీయంతో అరెస్టు చేయించారని, పోలీసుశాఖను సీఐడీ విభాగాన్ని చేతితొత్తులుగా చేసుకొని అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపే చర్య ప్రజాప్రభుత్వ వ్యతిరేకతనాన్ని చూపుతున్నారని, కలంకం లేని వ్యక్తిగా ఉన్న చంద్రబాబునాయుడిని అక్రమ కేసులతో జైలులో పెట్టారు. ఈ కేసు నుంచి ఆయన నిష్కలంగా వ్యక్తిగా బయటకు వస్తారని, ప్రతిఘటనకు నేతృత్వం వహించిన చేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సి..శ్రీనివాసరావు, సీబీఎన్ సంఘం నాయకుడు కుడితిని రాము, కుడితిని శ్రీనివాస్‌లు ప్రదర్శనకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.14 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా విశిష్టసేవలు అందించి, దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన మహావ్యక్తి చంద్రబాబునాయుడు అని, హైదరాబాద్‌ను ఐటీబీటీ హబ్‌గా నిర్మించడం ద్వారా దేశానికి ఆదర్శప్రాయుడయ్యారని పేర్కొన్నారు. అనేక మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపిన వారు, అటువంటి నాయకుడిని అరెస్టు చేయడం ఖండనీయమని తెలిపారు. బిల్‌గేట్స్ లాంటి మహావ్యక్తి చంద్రబాబునాయుడి సాధనలు చూసి ప్రశంసలు కురిపించారని, వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొస్తారని, జగన్‌మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమయ్యిందని చెప్పారు. ర్యాలీలో యువకులు, పిల్లలు, మహిళలతో పాటు వృద్ధులు కూడా పాల్గొని చంద్రబాబునాయుడి అరెస్టుకు నిరసనగా జరిగిన ర్యాలీ ప్రదర్శనకు సంఘీభావం తెలపడం విశేషం. ఈ సందర్భంలో బళ్లారి తెలుగు ప్రముఖులు గుర్రంలాల్ మోహన్, కోనంకి రామప్ప, గుత్తా చంద్రశేఖర్, కొత్తపలిల తిమ్మరాజు, ముండ్లూరు విజ్జి, కె.సి.బాబు, కాకర్లతోట మల్లికార్జున, కుడితిని శ్రీనివాస్, దామోదర్, రామాంజనేయులు, విష్ణు, విక్కీ, ఈశ్వరయ్య, అలివేలు సురేష్, రజనీ, రమాప్రభ, రామబ్రహ్మం, మాజీ మేయర్ రాజేశ్వరి సుబ్బరాయుడు, శ్రీనివాసరావు, కార్పొరేటర్ కోనంకి తిలక్, రామాంజనేయులు, అమరనాథ్‌చౌదరి, ఎన్టీఆర్ అభిమాన సంఘానికి చెందిన నాయకులు, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు ఎర్రిస్వామి, బుజ్జిలతో పాటు పవన్‌కళ్యాణ్ అభిమానుల సంఘం నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు కూడా పాల్గొని నిరసన తెలిపారు.



చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా బళ్లారిలో అభిమానులు. తెలుగు ప్రజలు చేపట్టిన ర్యాలీ

# కమనీయంగా రజత (వెండి) వినాయకుడి ఊరేగింపు

- శ్రీవాసవాంబ ఆలయ ప్రాంగణంలో విశేష పూజలతో కొలువుతీరిన వెండి వినాయకుడు







విశేష అలంకరణలో వెండి వినాయకుడు..,వెండి వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం..,వెండి వినాయకుడి విగ్రహఉత్సవ ఊరేగింపు దృశ్యం.

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

శ్రీ గౌరీ తనయుడు బొజ్జగణేశుని వినాయకచవితి పండుగను పురస్కరించుకుని గుంతకల్లు పట్టణంలో దాదాపు 120కిలోల మేర రజిత (వెండి) శ్రీ వరసిద్ధి వినాయకుడి విగ్రహంను విశేష అలంకరణ గావించి ప్రత్యేక పూజలతో సాంప్రదాయపద్ధతిన ఆదివారం సాయంత్రం వైభవంగా ఊరేగింపు కార్యక్రమంను అవోపా వినాయక ఉత్సవసేవా సమితి కమనీయంగా నిర్వహించింది. పట్టణంలోని అవోపా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పువ్వాడి చంద్రశేఖర్ స్వగృహంలో వేదపండితులు,అర్చకబృందం సంయుక్తంగా (రజత) శ్రీవినాయకుడిని ఉపస్థితించి ఆయన కుటుంబసభ్యులతో శాస్త్రోక్తంగా పంచామృతాభిషేక, చరప్రతిష్ట, మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించగా సదరు పూజా కార్యక్రమంకు పలువురు పురప్రముఖులు హాజరయ్యారు. ఈక్రమంలో విశేషపూజలతో విశేష పుష్పాలంకరణ గావించిన ఉత్సవపల్లకిలో శ్రీవారి వెండి విగ్రహంను ఉపస్థితింపచేసి విశేష పూజల అనంతర ం వారు భక్తులకు తీర్థప్రసాదంను వితరణగా అందించారు. తదుపరి ఉత్సవం ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీవారి విగ్రహ ఉత్సవపల్లకి ముందు పలువురు ఆర్యవైశ్య మహిళలు విశేష అలంకరణ గావించిన కళశములతో,వివిద సుగంధ ద్రవ్యములతో సుందరంగా అలంకరించిన రజత పల్లెముల హాజరుతో అవోపా ఆర్యవైశ్య కుటుంబాలచే ఉత్సవపల్లకిని ప్రధాన రహదారి మీదుగా భారీ ఊరేగింపుగా తరలి పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరిదేవి దేవాలయంలో ప్రత్యేక వేదికపై కొలువుతీర్చారు. అనంతరం ఆలయంలో కొలువుతీరిన వెండి వినాయకుడి విగ్రహంను ప్రతిష్టించి ఆర్యవైశ్య పురప్రముఖులచే జ్యోతి ప్రజ్వలన గావించి శ్రీవినాయక చవితి పూజకార్యక్రమాలతో ప్రారంభోత్సవంకు శ్రీకారంచుట్టారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా శ్రీస్వామి వారి వెండి వినాయకుడికి వేదపండితులు, అర్చకబృందం వారు మరోమారుగా భక్తులచే పంచగంగ అభిషేకములు, విశేష అర్చనలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఎం.భాస్కరరంగయ్య కుటుంబసభ్యులతో శ్రీస్వామివారి వెండి విగ్రహంను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఊయలలో ఉపస్థితింప చేసి ఘనంగా ఊయలసేవ కార్యక్రమంను చేపట్టారు. ఆలయంలో సేవాసమితి యొక్క శాశ్వతసభ్యులు,సేవాధాతల వారి కుటుంబసభ్యుల సమక్షంలో అర్చకబృందం శ్రీస్వామివారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. తదుపరి ఆర్యవైశ్య మహిళా భక్తులు భక్తిప్రపత్తులతో విశేష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,అవోపా వినాయక ఉత్సవ సేవాసమితి కార్యవర్గం సభ్యులుతో పాటు శ్రీ కస్తూరిబాగాంధి ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 5వ రోజుకు చేరిన టిడిపి రిలే నిరాహారదీక్షలు

- దీక్షలో తెలుగుమహిళలు... సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ తదితరులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధికారంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంను కోరుతూ పాలన సాగించిన తమ నాయకుడు అధినేత నారా చంద్రబాబునాయుడు పట్ల ప్రస్తుత వైకాపా రాష్ట్ర ప్రభుత్వ పాలకులు విచక్షణ కోల్పోతూ వికృత చేష్టలతో అన్యాయంగా అవినీతిని అంటగడుతూ అక్రమ ంగా అరెస్ట్ చేసిన తీరు హేయమని మాజీ ఎమ్మెల్యే ఆర్.జతేంద్రగౌడ్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బండారు ఆనంద్‌లతో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఉద్ఘాటించారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలో టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శాంతియుతంగా చేపట్టిన నిరసనగా రిలే నిరాహారదీక్షలు 5వ రోజుకు చేరుకోగా సదరు దీక్షలో తెలుగు మహిళలు పాల్గొన్నారు. వారి దీక్షలకు మాజీ ఎమ్మెల్యే, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌లతో పాటు పలువురు పార్టీ శ్రేణులు సంఘీభావం తెలిపారు.



తెలుగుమహిళల దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బండారు ఆనంద్ తదితరులు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో దుష్టులుచే పాలన సాగుతుండటం దురదృష్టకరమని, అటు ప్రజల సంక్షేమంను, ఇటు రాష్ట్ర అభివృద్ధిను విస్మరిస్తూ కేవలం కక్ష్య సాధింపు చర్యలుగా నియంత పాలన తలపిస్తున్నదన్నారు. రాబోవు ఎన్నికల సమరంలో ప్రజలు తమ ఓటు హక్కుతో వైకాపాను రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. తమ అధినేత పట్ల ఇలా నీచమైన రాజకీయాలతో అబద్ధాలతో కూడిన ఆరోపణలతో తప్పుడు కేసులతో అరెస్ట్‌లకు సిద్ధపడుతున్న తీరు హేయంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలలోని నివాసితులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలోని తెలుగు ప్రజలు ప్రధానంగా ఐటి ఉద్యోగులు సైతం తమ అధినేత చంద్రబాబు పట్ల బాసటగా నిలుస్తూ ఆంధోళనతో కూడిన నిరసన కార్యక్రమాలను చేపడుతున్న తీరు అభినందనీయమన్నారు. నిజమైన నాయకుడుగా అర్హత గల ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలన ఉందన్న సత్యాన్ని వారు రుజువు చేస్తున్న తీరు పట్ల వైకాపా పాలకులకు నిద్ర కరువైందని, తక్షణం వారు తమ తప్పులను దిద్దుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఛీత్కారాలతో వారు చరిత్ర హీనులుగా మారుతాయన్నారు. సాయంత్రం మాజీ ఎమ్మెల్యే దీక్షాపరులచే దీక్షలను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారిలో ఘనంగా కళ్యాణ కర్ణాటక దినోత్సవ ఆచరణ

- హైదరాబాద్ విమోచన పోరాటానికి శ్రమించిన మహావ్యక్తుల్ని మరిచిపోకూడదు..... జిల్లా మంత్రి బి.నాగేంద్ర

**బళ్లారి, సెప్టెంబర్17, ప్రభాతవార్త ;**

కళ్యాణ కర్ణాటక(హైదరాబాద్-కర్ణాటక) ప్రాంతాన్ని నిజాం పాలన నుంచి విముక్తి చేసి ప్రజలకు స్వాతంత్ర్యం కల్పించిన కళ్యాణ కర్ణాటక విమోచన పోరాటంలో శ్రమించిన మహనీయులను ఎన్నటికీ మరిచిపోకూడదని, వారి త్యాగ బలిదానాల గురించి ముందు తరాలకు తెలియజెప్పేలా స్మరించుకోవల్సిన దినం ఈరోజు అని రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ, ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ జూనియర్ కాలేజీ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కళ్యాణ కర్ణాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. భారతదేశంలో 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ నిజామ్‌ల పాలనలో చేరిన కళ్యాణ కర్ణాటక ప్రాంతానికి చెందిన కలబుర్గి, బీదర్, రాయచూరు, కొప్పళ, యాదగిరి, బళ్లారి, విజయనగర జిల్లాలు స్వాతంత్ర్యం పొందేందుకు ఒక సంవత్సరం వేచి చూడాల్సి వచ్చింది. ఆ సందర్భంలో ఈ ప్రాంతంలోని ఆర్థిక, సామాజిక, శైక్షణిక, సాంస్కృతిక రంగాల ప్రగతి లేక అట్టడుగున ప్రజలు జీవనం చేయాల్సిన పరిస్థితి దాపరించిందని, ఈ ప్రాంత ప్రజల్లో పోరాటానికి ధైర్యం నింపిన అనేక స్వాతంత్ర్య పోరాట యోధులు, సామాజిక ఉద్యమాలు జరిపిన మహనుభావులు, ఇతర సంఘసంస్థలు పోరాటానికి దిగి నిజాంల గుప్పిట్లో నుంచి స్వాతంత్ర్యం పొందిన ఘటనలు గుర్తు చేసుకోవాలని, నిజాం ప్రభువు మెడలు వంచి సర్దార్‌వల్లభాయ్‌పటేల్ కళ్యాణ కర్ణాటక ప్రాంతానికి స్వేచ్ఛా వాయువులు నింపడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. నాటి నుంచి కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రత్యేక ప్రాంతంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలను ముఖ్యవాహినిలోకి తీసుకొచ్చారన్నారు. విద్య, ఆరోగ్యం, జిల్లాల అభివృద్ధి, ప్రజలకు ఉపాధి కల్పన, రోడ్లు, తాగునీరు తదితర సౌకర్యాలు, వివిధ యోజనలు జారీలోకి తీసుకొచ్చి మిగతా ప్రాంతాలతో పాటు కళ్యాణ కర్ణాటక జిల్లాలను సమానంగా అభివృద్ధి పథంవైపు నడిచేలా అభివృద్ధి కార్యాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యేక స్థానమానం కల్పించే దృష్టితో రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 371జే జారీలోకి తీసుకొచ్చినట్లు, దీని ద్వారా ఈ ప్రాంత ప్రజలకు వారి, పిల్లలకు విద్య, ఉద్యోగంలో రిజర్వేషన్ కల్పించేందుకు వీలు కలుగుతుందని, 2013లో నవంబర్ 6వ తేదీన కళ్యాణ కర్ణాటక ప్రాంతాభివృద్ధి మండలిని కలబుర్గిలో ఏర్పాటు చేసినట్లు, ఇది ఈ ప్రాంతంలోని 40 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు అన్ని భాగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్యం, ఇతర రంగాల్లో ఎనలేని అభివృద్ధి జరిగిందని, నాటి నుంచి నేటివరకు ప్రత్యేక నిధులు ఈ మండలికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయిస్తూ వచ్చిందని, ప్రతి సంవత్సరం నిధులు పెంచడం కూడా జరుగుతుందని చెప్పారు. కళ్యాణ కర్ణాటక ప్రాంత అభివృద్ధి యోజన కింద రూ.342.87 కోట్లు నిధులు మంజూరు కాగా, మొత్తం 914 పనులు చేపట్టి, 446 పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు రూ.160.79 కోట్ల నిధులను వెచ్చించినట్లు, పెండింగ్‌లో ఉన్న 468 పనులు ప్రగతిదిశలో ఉన్నాయని మంత్రి నాగేంద్ర వెల్లడించారు. ఇప్పటివరకు బళ్లారి సబ్ డివిజన్‌లో మొత్తం 1,41,877 మంది అభ్యర్థులకు ఆర్టికల్ 371జే ప్రమాణ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. కళ్యాణకర్ణాటక ప్రాంతంలోని ఏడు జిల్లాల్లో విద్య, ఉద్యోగాల రిజర్వేషన్ కోసం 80 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఇతర జిల్లాల్లో ప్రజలకు 8 శాతం రిజర్వేషన్‌ను కల్పించడం జరిగింది. రాష్ట్రంలో అధికారంలో వచ్చిన తమ కాంగ్రెస్ ప్రభుత్వం మహత్తరమైన యోజనల ద్వారా రాష్ట్రంలోని నిరుపేద, మధ్యతరగతి ప్రజల జీవనంలో ఆర్థిక చైతన్యం నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్యారెంటీ యోజనలను రూపొందించింది. ఈ యోజనల ద్వారా మహిళా సబలీకరణతో పాటు అన్నివర్గాలకు చెందిన ఆర్థిక సంకష్టంలో ఉన్న ప్రజలందరికీ ఉచిత బస్సు సౌకర్యం, రూ.2 వేలు ఆర్థిక సాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం తదితర యోజనలు జారీలోకి తీసుకొచ్చామన్నారు. వీటితో పాటు అనేక యోజనలు ముమ్ముందు ఆచరణలోకి తీసుకొస్తామని మంత్రి నాగేంద్ర వివరించారు. ఈ సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి ప్రసంగించారు. మేయర్ డి.త్రివేణి, ఉప మేయర్ బి.జానకి, బళ్లారి పోలీస్ ఐజీపీ లోకేష్‌కుమార్, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప, మహానగరపాలికె సభ్యులు, జిల్లాస్థాయి, తాలూకా స్థాయి వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, సార్వజనికులు భారీగా పాల్గొన్నారు.

# ఒక దేశం...ఒకే ఎన్నిక

- ఒకే ఎన్నికపై జరిగే చర్చ వృథా తప్పా ఆచరణ కాదు
- మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప ఆరోపణ



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప

**బళ్లారి, సెప్టెంబర్17, ప్రభాతవార్త ;**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిసారి దేశంలో ప్రజల మధ్య అలజడి సృష్టిస్తున్నదని, తాజాగా తెరపైకి ఒకేదేశం-ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికలపై చర్చకు ఉపక్రమించడం దండగేనని, దీనివల్ల ఉపయోగంలేదని బళ్లారి మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప ఆరోపించారు. నగరంలో తన నివాసంలో పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన జమిలి ఎన్నికలపై గతంలో ఎన్నోసార్లు చర్చలు, సమాలోచనలు జరిగాయని, అయితే భారతదేశంలో అది ఆచరణ సాధ్యం కాదని, దేశంలో భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న రాష్ట్రాల్లో ప్రజల మనోభావాలపై ఎన్నికలు ఆధారపడి ఉంటాయని, అటువంటప్పుడు జమిలి ఎన్నికలు ప్రవేశపెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసిన సందర్భంలో గ్యారంటీ యోజనలు అమలులోకి తీసుకురావడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వం పట్ల మంచి నమ్మకం ఏర్పడిందని, ఇప్పటికే మహిళలకు గృహలక్ష్మి ద్వారా రూ.2 వేలు ఆర్థికసాయం అందజేయడం ద్వారా వారి ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, ప్రభుత్వపు సంక్షేమ పథకాలు ముమ్ముందు జారీలోకి తీసుకురావడం జరుగుతుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన అపారమేథస్సుతో జనరంజకమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల్లో ఉప ముఖ్యమంత్రి పదవులు ప్రకటించాలని పార్టీ హైకమాండ్‌ను కొన్ని రోజులుగా కోరుతుండడం తప్పేమిలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపిన ఆయన, 135 స్థానాలు పొంది రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పెద్ద పార్టీగా అవతరించిందని, ఈ నేపథ్యంలో ఒకే ఉప ముఖ్యమంత్రి స్థానాన్ని ప్రకటించి డి.కె.శివకుమార్‌ను డీసీఎంగా తీసుకున్నారని, అలాగే మైనార్టీల నుంచి ఒకరిని, ఎసీ ్స, ఎస్టీవర్గాల నుంచి ఒకరు చొప్పున ఉప ముఖ్యమంత్రులను తీసుకోవడంలో తప్పేమిలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కల్లుకంభ పంపాపతి, ఎల్.మారెన్న, వెంకటేష్‌హెగడే, అసుండి నాగరాజ్‌గౌడ, కందుకూరి రాముడు తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 17-09-2023 PM 10:29 Page 1



# బాబుకు మద్దతుగా కొనసాగుతున్న పోరు..?



కళ్లకు నల్ల రిబ్బన్లతో వెళ్లి నిరాహార దీక్ష చేపట్టిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకి వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. మడకశిర నియోజకవర్గంలో నాలుగు రోజులు నుంచి ర్యాలీలు, దీక్షలు కొనసాగిస్తున్నారు. 73 ఏళ్ల వయసులో చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ప్రభుత్వానికి హితవు పలికారు. నల్ల రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకుని రిలే నిరాహార దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. చంద్రబాబు జైలులో ఉన్న ఫోటోలు, వీడియోలు చూస్తూ జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుకు తానే సమాధి కట్టుకున్నారని ఆయన అన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ రిలే నిరాహార దీక్ష వద్ద సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబుకి మద్దతు తెలియజేస్తూ జగన్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని టిడిపి అధికారంలోకి రాగానే తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, కల్లూరి సర్పంచు నాగరాజు, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, బ్యాగర్లపల్లి రవి, డాక్టర్ కృష్ణమూర్తి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్ర, మాజీ డీలర్ సోము, రవి, కౌన్సిలర్లు ఉమాశంకర్, శీన మాజీ సర్పంచులు, మాజీకౌన్సిలర్లు, ఐటిడిపి కాంతరాజు, అమరాపురం మండలంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**- తేదేపా రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాస్‌మూర్తి**



తేదేపా రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాస్‌మూర్తి

**గుడిబండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ముందు నిరసిస్తూ మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర ్యంలో మడకశిర పట్టణంలో నిర్వహించే రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాస్‌మూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం తెలుగుదేశంపార్టీ నాయకుడు చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారని ఈ అక్రమ అరెస్టు నిరసిస్తూ మడకశిర పట్టణంలో గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నేడు సోమవారం నిరసన దీక్ష చేపట్టామని, అలాగే పంచాయితీ వారీగా సంతకాలు సేకరించి పార్టీ కార్యాలయానికి పంపించడం జరుగుతుందని కావున గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సన్మాన గ్రహీతతో బహుజన చైనత్య వేదిక సభ్యులు

**పెనుకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఆడిటోరియంలో హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ నేతృత్వంలో ఈ సన్మాన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథులుగా తెలుగు లెక్చరర్ దేవి శెట్టి రామన్న, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జన విజ్ఞాన వేదిక జోనల్ నాయకులు ఎంకె నబి, డివి ఎంసి మెంబర్ వెంకటేష్, జూనియర్ అధ్యక్షులు మూర్తి, ఆల్ కౌసర్ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్‌హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ దర్బార్ వలి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తిచాలా గౌరవప్రధమైనదని తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. సమాజంలో వృత్తితోపాటు సామాజిక స్పృహ అవసరమని తెలిపారు. సమాజంలో మన చుట్టూ ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు సోమందేపల్లికి చెందిన కె.కృష్ణప్ప, పెనుకొండ మండలంకు చెందిన జి.రమేష్, ఎం.ప్రభాకర్‌లను ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక సభ్యులురవికుమార్, సూర్యనారాయణ, నరసింహా, మారుతి, కౌన్సిలర్ శేషాద్రి ఎంఈఎఫ్ నాయకులు శ్రీనివాసులు, ఈశ్వర్, గోవిందు, హనుమంతు, ఉపాధ్యాయులు ఓబులేసు, నాగరాజు, రాము తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాజసేవలో ఆత్మీయ ట్రస్టు ఆదర్శనీయం



గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ పద్మావతి

**ధర్మవరం టౌన్; సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ తరించాలని డాక్టర్ పద్మావతి తెలిపారు. సుదీర్ఘ కాలం నుండి సామాజిక సేవలో ఆత్మీయ ట్రస్టు ఆదర్శంగా నిలించిందని ఆమె ప్రశంసించారు. ఈ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం కాకతీయ విద్యా నికేతన్‌లో నిర్వహించిన గుండె చికిత్సా శిబిరం ప్రారంభో త్సవంలో ఆమెతో ఎస్ఐ నాగ మోహన్, పట్టణ సిఐ సుబ్రహ్మ ణ్యం ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మీయ ట్రస్టు సమాజ హితం కోరుతూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యారంగం, అభాగ్యులను ఆదుకోవడంతో పాటు పలు సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉందన్నారు. సమాజ సేవలో ఉన్న సంతృప్తి ఎందులోనూ లేదన్నారు. గుండె సంబందిత రోగులకు అనంతపురంకు చెందిన మార్క్ హార్ట్ ఇన్స్టిట్యూట్ మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 2-డి ఎకో,ఇసిజి, బ్లడ్ షుగర్,బిపి తదితర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి తగిన జాగ్రత్తలు తెలిపారు. వైద్యులు అమర్ మహేష్, నాగరాజులు మాట్లాడుతూ గుండె జబ్బులు ఉన్న రోగులు తీసుకోవాలసిన జాగ్రత్తలను, నివారణోపాయాలను వివరించారు. ట్రస్టు అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరం నిర్వహణకు సహకరించిన మార్క్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో 148 మంది రోగులు వైద్య సేవలు పొందారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు శెట్టిపి రామిరెడ్డి, పాఠశాల కరెస్పాండెంట్ నిర్మలాదేవి, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి

**-పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**



**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వినాయక చవితి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వాడవాడల్లో చిన్నా పెద్ద అందరూ కలిసి వినాయక మండపాలు ఏర్పాటు చేసుకొని అందులో విఘ్ననాయకుడి విగ్రహాలను కొలువుదీర్చి భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు పండుగను వైభవంగా జరుపుకోవడం ఈ పండుగ ప్రత్యేకతన్నారు. ఆ విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

## వర్షం కోసం బూదగవి గ్రామంలో ఎడ జాతర..!

**-తూర్పు కొండల్లోని గుండ్లవద్ద నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు**



నైవేద్యాన్ని కొండపైకి తరలిస్తున్న గ్రామస్థులు



కొండవద్ద ప్రసాదంపెట్టి పూజలు చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఆదివారం వర్షం కోసం ఎడ జాతర భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉత్తరకార్తీలో ఎడ జాతర నిర్వహించ డంవల్ల సంవృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి అందరూ సుఖ సంతోషాలతో ఉంటారని అనాధిగా వస్తున్న సాంప్రదాయం. ఈ మేరకు గ్రామానికి చెందిన కాపులు, వడ్డేర్లు, కురుబలు, బోయలు, బెస్త తదితర కులాలకు చెందిన ప్రజలందరూ నైవేద్యాలను తయారు చేసుకొని ఊరేగింపుగా తూర్పు కొండల్లోకి చేరుకొని అక్కడ కులానికి ఒకటి చొప్పున పూజింపడుతున్న గుండ్లవద్ద నైవేద్యాన్ని పెట్టి పూజలు చేశారు. అనంతరం అక్కడే అన్న ప్రసాదాన్ని స్వీకరించి వర్షాలు కురిపించాలని వరుణ దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ కొనగోళ్ల సందడి

**-కిటకిటలాడిన క్లాక్‌టవర్, తెలుగుతల్లి, వైఎస్ఆర్ విగ్రహం సర్కిళ్లు**



క్లాక్‌టవర్, ప్రధాన కూడళ్లలో వినాయక చవితి పండుగ కొనగోళ్ల దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

సర్వ విఘ్నాలు దూరం చేసే వినాయక చవితి పండుగను ప్రజలు కరువు పరిస్థితు ల్లోనూ వైభవంగా జరుపుకొం టున్నా రు. సోమవారం జరిగే పండుగకు నిత్యవ సర వస్తువులు, పూజా సామాగ్రి, కూరగా యలు కొనగోళ్లతో ఆదివారం పట్టణంలోని క్లాక్‌టవర్, తెలుగుతల్లి, వైఎస్ఆర్ విగ్రహం సర్కిళ్లు కిటికిటలాడుతూ కనిపించాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలతోపాటు పలుచోట్ల మట్టి విగ్రహాలు కూడా అమ్మకానికి పెట్టగా మట్టి విగ్రహాలకు డిమాండ్ కనిపించింది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాల ధరలు అమాంతం పెరిగిపోవడం ఇందుకు కారణమైంది. నిత్యవసర వస్తువులు మొదలు, పూజా సామాగ్రి, కూరగాయల ధరలు చుక్కలనంటడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రభుత్వం ధరలనియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తంచేయడం కనిపించింది. విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతోనైనా సంవృద్ధిగా వర్షాలు కురవాలని ప్రజలు వేడుకొంటున్నారు.

## వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా అందరినీ కలుపుకొని పనిచేయండి

**-పార్టీ నూతన అధ్యక్షులకు దిశా నిర్ధేశం చేసిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను సన్మానించిన వివిధ మండలాల బాధ్యులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పార్టీ నాయ కులు, కార్యక ర్తలను కలుపుకొని పార్టీను మరొక మారు అధికారంలో కి తీసు కురావడమే లక్ష్యంగా పనిచే యాలని ఉరవకొం డ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి దిశా నిర్ధేశం చేశారు. ఉరవకొండ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు నూతనంగా నియమితులైన వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ఆదివారం ఉదయం జిల్లా కేంద్రం అనంతపురంలో మాజీ ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి వారితో మాట్లాడుతూ బూత్‌స్థాయి నుండి పార్టీను పటిష్టం చేస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొంటూ నియోజకవర్గంలో పార్టీ విజయానికి అంకితభా వంతో పనిచేయాలన్నారు. వ్యక్తిగత విభేదాలు, అజెండాలో ఏవున్నా పక్కనబెట్టి అందరూ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, రూరల్ మండల అధ్యక్షులు బోయ సుంకన్న, కూడేరు, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప మండలా ల అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, బసన్న, మచ్చన్న, కమ్మ, ఎంబీసీ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బి.తేజోనాథ్, జోగి వెంకటేష్, నాయకులు యం.అశోక్‌కుమార్, మూలగిరిపల్లి ఓబన్న, భరత్‌రెడ్డి, ఉస్మాన్, ఓబన్న, శ్రీనివాసులు, ఆసిఫ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

**-మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించిన విశ్వబ్రాహ్మణులు**



ఉరవకొండలో శ్రీ విశ్వకర్మ చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఉంచి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పట్టణంలో ఆదివారం శ్రీ విశ్వకర్మ జయంతి వైభవంగా జరిగింది. విశ్వబ్రాహ్మణులు స్థానిక శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంవద్దగల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా ముస్తాబు చేసిన ట్రాక్టర్‌లో శ్రీ విశ్వకర్మ భారీ చిత్రపటాన్ని కొలువుదీర్చి మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య ప్రధాన వీధుల గుండా శ్రీ ఈశ్వరమ్మ ఆలయం వరకు గ్రామోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు మాట్లాడుతూ విశ్వకర్మ దివ్యశిల్పి అని ఆయన స్వయంభూ ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డారన్నారు. పురాణాల ప్రకారం ఎన్నో పట్టణాలను నాగులు యుగాలలో నిర్మించారని సత్యయుగంలో దేవతల కోసం స్వర్గలోకం, త్రేతాయుగంలో శివుని కోసం సువర్ణలంకను, ద్వాపర యుగంలో కృష్ణుడి కోసం ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం, ఇంద్రప్రస్థం, పాండవులు నివశించడానికి మయసభలను నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో వి.తిప్పయ్య ఆచారి, బీయంఎస్ లక్ష్మయ్య, బీజేపీ లాలెప్ప, ఆర్ఎస్ఎస్ జగదీష్, అంగన్‌వాడీ గిరిజమ్మ, కార్యనిర్వహకులు గోపి ఆచారి, వి.జగదీష్ ఆచారి, వి.రాజశేఖర్ ఆచారి, రాఘవేంద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురు వ్యక్తుల మధ్య తీవ్ర ఘర్షణ

**-కత్తి, బీర్ బాటిళ్లలో పరస్పర దాడి చేసుకోవడంతో తీవ్రగాయాలు**



ఒకరిపై ఒకరు పిర్యాదు చేసుకోవడానికి గాయాలతోనే పోలీస్ స్టేషన్‌కు వచ్చిన చంద్ర, దాదా ఖలంధర్

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

చిన్న చిన్న గొడవల కారణంగా ఒకే వీధిలో నివసించే ఒకరంటే ఒకరు గిట్టని ఇద్దరు వ్యక్తుల మధ్య మాటమాట పెరిగి జరిగిన ఘర్షణ తీవ్రస్థాయికి చేరి కత్తులు, బీరు బాటిళ్లతో కొట్టుకోవడంతో పట్టణంలోని 11వ వార్డులో నివసించే చంద్ర (ఫైనాన్షియర్), దాదా ఖలంధర్ (మొబైల్ మెకానిక్)లు తీవ్రంగా గాయపడిన ఘటన పట్టణంలో సోమవారం తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో చోటు చేసుకుంది. పోలీసుల ద్వారా తెలిసిన మేర కు వివరాల్లోకి వెళితే...తెల్లవారుజామున ఇరువురు పార్కు ఆంజినేయ స్వామి ఆలయంవద్ద గొడవపడి విచక్షణా రహితంగా కొట్టుకోవడంతో తీవ్ర రక్తగాయాలుకాగా వారు పోలీసులకు పిర్యాదు చేసుకోవడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఇరువురి శరీర భాగాల నుండి రక్తస్రావం అధికంగా ఉండటంతో పోలీసులు వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలిచారు. పరీక్షించి ప్రాధమిక చికిత్స నిర్వహించిన వైద్యులు ఇరువురికి మెరుగైన వైద్యం అవసరమని నిర్ధారించగా అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## అనుమతి లేనిదే విగ్రహాలను ఏర్పాటు చేయ వద్దు - సిఐ, ఎస్ఐలు



విలేకర్లతో మాట్లాడుతున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

అనుమతి లేనిదే గణపతి మంటపాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయకూడదని సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ లావణ్యలు తెలిపారు. ఎక్కడైనా స్థలం దారుల అనుమతితోపాటు, పోలీసుల అనుమతి తీసుకుని విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో కానీ, ప్రైవేట్ స్థలాల్లో కానీ అనుమతి లేనిదే, విగ్రహాలను పెట్టరాదని, డిజె అనుమతి కూడా లేదన్నారు. 3 రోజుల్లో లేదా ఐదు రోజుల్లోపు గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మరీ ముఖ్యంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ లావణ్య తెలిపారు.

## భారతదేశ ఖ్యాతిని విస్తరించడంలో నరేంద్రమోడీ సంకల్పం గొప్పది

**మడకశిర సెప్టెంబర్ 17 ప్రభాతవార్త;** పట్టణ పరిధిలోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ మరియు రాష్ట్ర మార్కెట్ యార్డు ఆర్‌బికె సెంటర్స్ ఇంఛార్జ్ యస్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ 73వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. నరేంద్రమోడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గాయిత్రి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లను పంచిపెట్టారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నరే ంద్రమోడీ భారతదేశ ఖ్యాతిని విస్తరించడంలో ఆయన సంకల్పం గొప్పదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ కౌసల్య యోజన పథకం ద్వారా చేతి వృత్తుల వారికి వడ్రంగి, కమ్మరి, శిల్ప కళాకారులు చెప్పులు కుట్టుకునే వారు, క్షురకులు బట్టలు ఉతికే వారు, బట్టలు కుట్టేవారు, బొమ్మల తయారుచేసే వారులు ఇలా 16 రకాల చేతి వృత్తుల వారికి శిక్షణ కల్పించి వారికి పనిముట్లు కొనుగోలుకు కూడా లక్ష రూపాయల వరకు రుణాలు కల్పించే ఈ పథకాన్ని ప్రధానమంత్రి జన్మదిన సందర్భంగా ప్రారంభించారన్నారు. విశ్వంలో భారతదేశ ఖ్యాతిని విస్తరణ చేయడంలోను దేశ ప్రజలకు ఆర్థిక విద్య న్యాయ ఉపాధి ఆరోగ్య భీమా స్వాలంబన రక్షణ తో పాటు సమగ్ర విధానం ఒకే దేశం ఒకే ప్రజా పంపిణీ ఒకే చట్టం ఒకే న్యాయం అందరి వికాస్ ని కోరే నిత్యాశ్రామిక యోగి అని కొనియాడారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కెవిఆర్.గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నారాయణప్ప, కిసానన మోర్చా మండల అధ్యక్షులు శివరాంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చిదానందనాయుడు, కార్యదర్శి విరూపాక్ష,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కవిత, సునంద, రాధమ్మ, పట్టణ కార్యదర్శి శివకుమార్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, పెన్నప్ప చీపులేటి నారాయణ, మెళవాయి నాగరాజు వివిధ కులవృత్తులకు సంబంధించిన కార్యకర్తలు, సిఎస్సీ సెంటర్ అధికారి హంపన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి చంద్రశేఖర్

# కళ్లకు గంతలు కట్టుకొని వినూత్నంగా రిలే నిరాహార దీక్షలు

**-చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు**



కళ్లకు గంతలు కట్టుకొని రిలే దీక్షల్లో పాల్గొన్న నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత వ్ం కక్షగట్టి ప్రతిపక్ష నేత, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేయించిందని నిరశిస్తూ "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అన్న నినాదంతో నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 5వ రోజు బెలుగుప్ప మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కటు ్టకొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ వినూత్నంగా కొనసాగాయి. చంద్రబాబునాయుడు




సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కడిగిన ముత్యంగా బయటకు రావాలని కోరుతూ ఉదయం పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బెలుగుప్ప మండల అధ్యక్షులు ప్రసాద్, నాయకులు తిప్పయ్య, మల్లికార్జున, తిమ్మప్ప తదితరులు మాట్లాడుతూ 42 సంవత్సరాల రాజకీయ చరిత్రలో మచ్చలేని నాయకుడిగా ఉన్న చంద్రబాబునాయుడిపై జగన్ అక్రమంగా అవినీతి కేసు పెట్టించాడని వాపోయారు. 32 కేసుల్లో నిందితుడిగావున్న ఆర్థిక నేరస్థుడు జగన్ దర్జాగా బయట తిరుగుతుంటే చంద్రబాబును జైలులో పెట్టడం దారుణమన్నారు. తమ నాయకుడు బయటకు వచ్చేంతవరకు ఉద్యమాలు ఆగవని మరింత ఉద్ధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండల నాయ కులు రాధాకృష్ణ, విరుపాపల్లి రాధాకృష్ణ, అవులన్న రాము, ఆనందప్ప, త్రివేది నాయుడు, ప్రతాప్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జీడిపల్లి వెంకటనాయుడు, తగ్గుపర్తి వెంకటనాయుడుతోపాటు పార్టీ జిల్లా ప్రధాన కార్యదరి ్శ శ్రీధర్‌చౌదరి, నాయకులు దేవినేని పురుషోత్తం, ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, వి.సుంకరత్నమ్మ, బ్రహ్మయ్య, ప్యారం కేశవానంద, కురుగుంట మలోబులు, మురళి, ప్యారం భరత్, సుధాకర్, ఈడిగ వేణుగౌడ్, యం.రామాంజినేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ ఉరవకొండ మండల సమన్వయకర్తగా మూలగిరిపలి ఓబన్న

**-పట్టణ, మండల కమిటీలను సమన్వయపర్చే బాధ్యతలు అప్పగింత**

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



మూలగిరిపల్లి ఓబన్న

వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ మండల సమన్వయకర్తగా మూలగిరిపల్లి గ్రామానికి చెందిన ఓబన్నను నియమించడం జరిగిందని పార్టీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో నాలుగు మండలాలకు ఒకే కమిటీలు ఉండగా ఉరవకొండ మండలానికి మాత్రమే ఉరవకొండ పట్టణ, రూరల్ మండల కమిటీలు ఉండటంతో ఆ రెండు కమిటీలను సమన్వయపర్చుడానికిగాను మూలగిరిపల్లి ఓబన్నకు సమన్వయకర్త బాధ్యతలు అప్పగించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులును సన్మానించిన గిరిజన మోర్చా

**-జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఆ పదవిలో కొనసాగింపు హర్షం**



బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులును పార్టీ గిరిజన మోర్చా నాయకులు ఆదివారం గజమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ భవనంలో ఉదయం గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్‌నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. సన్మాన ం అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీ అదిష్టానం సందిరెడ్డి శ్రీనివాసులుకు మరొకసారి జిల్లా అధ్యక్షునిగా కొనసాగించడం హర్షించదగ్గ విషయమని ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకొండ్ల వెంకటేష్, మూడ్ కేశవనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.అశోక్‌కుమార్ నాయక్, కార్యదర్శి సంజీవ్‌నాయక్, నాయకులు పామిడి చౌహాన్, అంజినాయక్, కూడేరు వెంకటేష్ నాయక్, శీనానాయక్, హరికృష్ణనాయక్, కృష్ణానాయక్, మురళినాయక్, కేశవనాయక్, వీరా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



ప్రజలకు మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్న నిస్వార్థ ఫౌండేషర్ ప్రతినిధులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని నిస్వార్థ (నవతర సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ) ఫౌండేషన్ ప్రతినిధులు తాటికొండ వెంకట్, నాగమల్లి ఓబులేష్ తదితరులు పిలుపునిచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ముందు విద్యుత్ సబ్ స్టేషన్‌వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రజలకు వందలాది మట్టి వినాయక విగ్రహాల ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిస్వార్థ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసి కెమికల్స్‌తో తయారుచేసిన రంగులు వేసిన విగ్రహాలతో కాలుష్యం ఏర్పడి నిమజ్జనం చేసిన నీరు కలుషితమై వాటిని సేవించిన మనుషులు, పశుపక్షాదులు రోగాల బారిన పడతారన్నారు. ఈ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

కదిరి టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

భారతదేశప్రధాని నరేంద్రమోదీ 73వ జన్మదిన వేడుకలను ఆపార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆరోగ్య రక్ష పథకమైన ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత మిషన్ ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షలు, అలాగే పథకం కింద లబ్ది చేకూరిన లబ్ధిదారుడికి దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఎన్‌ప్యానల్ ఆసుపత్రుల్లో నగదు రహిత ప్రయోజనం పొందడానికి అనుమతించబడుతారని తెలియజేశారు. ప్రతి నెల ఆదివారం వజ్రఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నామని గ్రామీణ ప్రాంతాల్లోవారు ఎవరైనా ఉంటే వారికి తెలియ జేయాలన్నారు. వజ్రఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలుగా దాదాపు 60వేల మంది వృద్ధులకు కంటి ఆపరేషన్లు చేయించిన ఘనత తమదే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న వజ్ర

## ఎమ్మెల్యే సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తాం

### - ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమంలో నూతన మండల కన్వీనర్లు

కదిరి టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, కదిరి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు నూతనంగా ఎంపికైన వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన మండల కన్వీనర్లు కొత్త రంగారెడ్డి, డిపి.ఫయాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కలిసి ఎమ్మెల్యేకి ఘనంగా దుశ్శాలువాతో, పూలమాలలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యేకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నూతన మండల కన్వీనర్లు

## భారీ వర్షానికి నేల కొరిగిన వరి

### - రూ 1.5 లక్షల నష్టం వాటిల్లినట్లు భాదిత రైతు ఆవేదన

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : మండలంలోని వెంకటాపురం పంచాయితీ నల్లగుట్లపల్లిలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కంకి దశలో ఉన్న వరిపైరు నేలకొరిగి రూ 1.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు రైతు డేరంగుల లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలుతో తనకున్న 2 ఎకరాల్లో వరిపంట సాగుచేశానన్నారు. పంట ఎంతో ఆశాజనకంగా ఉడడంతో ఈ యేడాదైనా అప్పులు తీర్చాలని అనుకున్నానన్నారు. అయితే శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తన ఆశలు అడియాసలయ్యాయని కంకి దశలో ఉన్న వరిపంట మొత్తం నెలకొరిగిపోయిందని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని మహిళా రైతు లక్ష్మీదేవి కోరారు.



: నేలకొరిగిన వరి

## జనసేన ఆధ్వర్యంలో మట్టి గణపయ్యల పంపిణీ

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

జనసేన జిల్లా అధ్యక్షులు అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ ఆధ్వర్యంలోఆదివారం స్థానిక సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయం వద్ద మట్టి గణపయ్యల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర అధ్యక్షులు బాబురావు హాజరై నగర వాసులకు మట్టి గణపయ్యలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యవరణహితం జనసేన మూల సిద్ధాంతమని, అందులో భాగంగా జనసేన అధ్యక్షులు, అనంతపురం అర్బన్‌ఇన్‌చార్జ్ టిసి వరుణ్ ప్రతి సంవత్సరం నగర వాసులకు మట్టి గణపయ్యలను పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపయ్యలను పూజించి ఆ విగ్నేశ్వరుని కృపకు పాత్రులు కావాలని అభిలాషించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శిలు కిరన్‌కుమార్, జయమ్మ, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శిలు లాల్‌స్వామి, అంజి, రాజేష్ కన్నా, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, వీర మహిళలు అనసూయ, దాసరి సహిత, నాయకులు ఎంవి.శ్రీనివాస్, చిరు, ల్మాన్, పెండ్లి మర్రి శీన, నజీమ్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

## జగనాసురుని చెరనుంచి రక్షించు మాతా

### - చంద్రబాబు విడుదల కోసం మల్లూరమ్మ ఆలయంలో జయరాం పూజలు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న రాక్షసుడు జగనాసురుని చెరనుంచి రక్షించు మాతా అంటూ ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాం మల్లూరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని నారప్పగారిపల్లి సోమావతి నది యేటి ఒడ్డున వెలసిన మల్లూరమ్మ తల్లి ఆలయంలో చంద్రబాబు విడుదల కోసం విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మల్లెల జయరాం మాట్లాడుతూ...టీడీపీకి వస్తున్న ప్రజాదరణ చూసి వచ్చే స్వారత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాభవం తప్పదన్న భయంతో జగన్ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో నిరాధారమైన అభియోగాలు మోపి చంద్రబాబును అరెస్ట్ చేసి జైలుకు పంపారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన టీడీపీ యాత్రలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడంతో జర్ణించుకోలేక జగన్ ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడన్నారు. వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న సంగతి గుర్తెరిగి మసలుకోవాలని ఆయన హితవు పలికారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు కడిగిన ముత్యంలా మళ్లీ ప్రజల్లోకి వస్తాడన్నారు. జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించు తల్లి అని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో బాబుకు తోడుగా మేము సైతం అన్న నినాదంతో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఆయన వెంట వడ్డెర యూత్ జిల్లా అధ్యక్షుడు ఇరగదిండ్ల నాగార్జున, జిల్లా కార్యదర్శి రమణ, కిష్టప్ప, రామచంద్ర, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.



: పూజల్లో పాల్గొన్న జయరాం

## ఎంపిటిసిని పరామర్శించిన ఎంపిపి

రాప్తాడు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాప్తాడు మండలం మరూరు గ్రామం ఎంపిటిసి మాచిరెడ్డి వెంకటలక్ష్మమ్మ ఆరోగ్యం భాగలేక ఉండటంతో విషయం తెలుసుకున్న రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి వెళ్లి పరామర్శించారు.



ఎంపిటిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న ఎంపిపి

## వైద్య శిభిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నంబులపూలకుంట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెడబల్లి గ్రామం నందు కీ.శే.పెడబల్లి రమేష్‌రెడ్డి సంవత్సరికం సందర్భంగా వైద్య శిభిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి, సతీమణి డాక్టర్ ఉషారాణిలు ముఖ్య అతిథులగా హాజరై ఈ వైద్య శిభిరంను ప్రారంభించడం జరిగింది. అనంతరం కీ.శే. రమేష్‌రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగింది. వైద్యశిభిరానికి విచ్చేసిన వైద్యులకు దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సిద్దారెడ్డిని దుశ్శాలువతో సత్కరిస్తున్న దృశ్యం

## హాఫీజ్ జావిద్ రబ్బానిని సన్మానించిన నగర మేయర్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని నిర్మలానంద నగర్‌లో ఉన్న ఆర్.రహమాన్ మసీదులో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరైన హాఫీజ్ జావిద్ రబ్బానిని అనంతపురం నగర మేయర్ మహ్మద్ వసీం సలీమ్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్ ప్రత్యేకంగా సన్మానించారు. మసీదులో నిర్వహించిన ఆద్యాత్మిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అల్లా సూచించిన మార్గం మొహ్మద్ ప్రవక్త అనుసరించిన మార్గాన్ని అనుసరించాలని ఆయన కోరారు. ఆద్యాత్మికత వైపుకు ప్రతి ఒక్కరూ మాట్లాడాలని పిలుపునిచ్చారు. చెడును పారదోలే లా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇతరుల పట్ల సోదర భావంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు ముతవల్లి సోహైల్, మసూద్, మేహరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

## ఎపికుంట వైసిపి మండల కన్వీనర్‌గా కొత్త రంగారెడ్డి



నూతన మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే

నంబులపూలకుంట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

నంబులపూలకుంట మండల వైసిపి కన్వీనర్‌గా కొత్త రంగారెడ్డిని నియమిస్తూన్నట్లు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి కార్యాల యంలో నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లా డుతూ తనకు ఈ అవకాశం కల్పిం చిన ఎమ్మెల్యే సిద్దారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండల కన్వీనర్‌గా ఎంపికైనందుకు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో సత్కరించడం జరిగింది.

## నోరు అదుపులో పెట్టుకో పవన్ కళ్యాణ్

### - వైకాపా ఐటి జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురంలో నిర్వహించిన సమావేశంలో వైసీపీ ఐటి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. పవన్‌కళ్యాణ్ పార్ట్ టైం రాజకీయాలు చేస్తూ వారాంతాల్లో ఆంధ్రప్రదేశ్‌కి వస్తున్న ఎ న్నికలకు 6 నెలల ముందు నుంచి హడావిడి చేస్తూ ఎప్పటి నుండో తెలుగుదేశంతో లోపాయికారి ఒప్పందం పెట్టుకుని ఆంధ్రప్రదేశ్‌ని సర్వనాశనం చేసి ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌ని విభజిస్తున్నప్పుడు నోరు మూసుకుని కూర్చొని బిజెపి, టిడిపితో అధికారాన్ని పంచుకుంటూ ఉమ్మడి రాష్ట్రాలకు హైదరాబాద్ 10 సంవత్సరాల రాజధాని అక్కడి ఆస్తులని వదులుకుని ఓటుకు నోటు భయంతో చంద్రబాబు వస్తే ఆయనకు కొమ్ముకాసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారన్నారు.



వై.రాజశేఖర్‌రెడ్డి



రైతుకు జేబా ప్యాకెట్ అందజేస్తున్న వ్యవసాయ అధికారి

## హైడ్రోజల్ వాడకంపై ప్రదక్షణ క్షేత్రం

నంబులపూలకుంట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పోరెడ్డివారిపల్లి గ్రామంలోని రైతు పి. గోవిందురెడ్డి సంబంధించిన కందిపంటను మండల వ్యవసాయశాఖ అధికారి వి.లోకేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారు పూసా హైడ్రోజోల్ (జేబా) పైన ప్రదర్శన క్షేత్రంను నిర్వహించడం జరిగింది. జేబా అనునది వేయుట వలన పంట ఎండిపోకుండా వర్షం వచ్చినప్పుడూ ఇది నీటిని పీల్చుకొని ఉబ్బి ఉండి వర్షం లేనప్పుడు పంట వాడిపోకుండా , పంట ఎద్దడికి గురికాకుండా తేమను వదులుతూ కాపాడుతుంది. జేబా అనునది వర్షాధారంగా సాగు చేసేటువంటి అన్ని రకాల పంటలలో , ఉద్యానపంటలో కూడా ఉపయోగించవచ్చున్నారు. జేబా అనునది 5కెజి ప్యాకెట్ రూపంలో దొరుకుతుంది. దీనిని 20 కెజిల మట్టితో కాని, ఎరువుతో కానీ ఇసుకతో కానీ కలిపి వాడుకోవచ్చున్నారు. నీటి ఆధారంగా పండించే పంటలలో కూడా జేబాను ఉపయోగించుట వలన నీటి తడులు సంఖ్య తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఆత్మ సిబ్బంది, ఏటియంఏ, యంపిఈఓ, ప్రదక్షణ క్షేత్రం రైతు, గ్రామరైతులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో ప్రారంభమైన చవితి సంబరాలు

### - కిక్కిరిసిన ప్రధాన కూడళ్లు, సంతమార్కెట్

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

వినాయకచవితి పండుగ సంబరాలు తాడిపత్రిలో ప్రారంభమయ్యాయి. సోమవారం వినాయకచవితిని జరుపుకునేం దుకు అవసరమైన పూజాసామాగ్రి కోసం వచ్చిన వారితో ఆదివారం పట్టణం కిటకిటలాడింది. తాడిపత్రి పట్టణం, తాడిపత్రిరూరల్ మండలాల నుండి గ్రామీణ ప్రజలు వేల సంఖ్యలో పట్టణానికి వచ్చి పూజా సామాగ్రిని కొనుగోలు చేశారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నా వినాయకునికి వడ్డించే పిండి పదార్థాల కోసం సరుకులు కొనుగోలు చేసి పండుగ జరుపుకుంటున్నారు. వివిధ రకాల పండ్లు, పత్రి, మామిడి ఆకులు, అరటి ఆకులు, చెరకుగడలను మార్కెట్‌లో గుట్టలుగా వేసి విక్రయిస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని పోలీసుస్టేషన్ సర్కిల్, నూతన కూరగాయలమార్కెట్ కిక్కిరిసిపోయాయి. మరోవైపు విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో వివిధ ప్రాంతాలకు తరలివెళ్లే వారి రద్దీ సాయంత్రం ఎక్కువగా పెరిగింది. ఇక పట్టణంలో అన్ని ప్రధాన వీధుల్లో వినాయక విగ్రహాలను నిలబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విగ్రహాల ధర అమాంతంగా పెరగడంతో చిన్న విగ్రహాల కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఈ ఏడాది పోటీగా విగ్రహాలను నిలబెట్టనున్నారు.



వినాయకుని విగ్రహాలు కొనుగోలు చేస్తున్న దృశ్యం



పూలు, చెరకు గడలు, పూజా సామాగ్రి విక్రయిస్తున్న దృశ్యం

## యోగాలో జిల్లా స్థాయిలో మెరిసిన యాడికి మండల క్రీడాకారులు

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

జిల్లా స్థాయిలో ఆదివారం నిర్వహించిన యోగా పోటీల్లో యాడికి మండలానికి చెందిన క్రీడాకారులు వివిధ విభాగాల్లో ప్రతిభ చాటి జిల్లా స్థాయిలో యాడికి ఘనతను చాటినట్లు గురువు గరిడి శివన్న తెలిపారు. ఇందులో 60 సంవత్సరాల వయసు విభాగంలో ప్రథమ బహుమతి గరిడి శివన్న, 40-50 సంవత్సరాల వయసు విభాగంలో ప్రథమ బహుమతి యాడికి మండలం నగరూరు గ్రామానికి చెందిన నాగార్జున, 24-30 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసులు, ద్వితీయ బహుమతి ఎం.మోహనకృష్ణ, మూడవ బహుమతి కర్ణ మెకానిక్, 14-18 సంవత్సరాల విభాగంలో నాల్గవ బహుమతి యాడికి పెద్దకోట్ల గోవర్ధన్, 8-14 సంవత్సరాల విభాగంలో మొదటి బహుమతి యాడికి మండలం నగరూరు గ్రామానికి చెందిన శ్రీకర్, మూడవ బహుమతి వెంకటకృష్ణ గెలుపొందినట్లు గరిడి శివన్న తెలిపారు. గెలుపొందిన క్రీడాకారు లకు జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలను అందచే శారు. యోగాలో యాడికి మండల క్రీడాకారులు ప్రతిభ చూపడం పట్ల మండల ప్రజలు హర్షం వ్య క్తం చేస్తున్నారు. అనంతరం యోగా గురువు గరిడి శివన్నను ప్రత్యేకంగా అభినం దించి సన్మానం చేసినట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి అబ్దుల్‌రజాక్, లియో క్లబ్ యాడికి అధ్యక్షులు విశ్వనాథ్ తెలిపారు.



ప్రశంసా పత్రాలను అందుకుంటున్న యోగా క్రీడాకారులు

## ఘనంగా ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలు

పుట్లూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడి 73వ జన్మదిన వేడుకలను ఆదివారం మండల బిజెపి అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆయురారోగ్యాలతో నూరేళ్లు ఇలాగే పరిపాలన సాగించాలని ఆ దేవున్ని కోరుకున్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కింద ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఈ పథకం వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, మధ్య తరగతి, చిన్న వ్యాపారస్తులు వ్యాపారం వృద్ధి చెందడానికి లక్ష నుండి 3 లక్షల రూపాయల వరకు లోన్ సదుపాయం కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్యఉద్దేశ్య మన్నారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిరునగరి ఆంజనే యస్వామి, రామిరెడ్డి, నరసిం హారెడ్డి, ఎం. వెంకటయ్య, ఓబిసి మోర్చా మండల అధ్యక్ష లు రాగేని రామాంజియాదవ్, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్ష లు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, రాజశేఖ ర్‌రెడ్డి, అంజి, లక్ష్మ య్య, రామచంద్రారెడ్డి, ఆర్ఎస్ ఎస్ కార్యకర్త సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న బిజెపి నాయకులు

## వినాయక నిమజ్జనానికి నిబంధనలు పాటించాలి - ఎస్ఐ

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

వినాయక నిమజ్జనానికి నిబంధనలు పాటించాలని ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి యాడికి మోడల్‌స్కూల్ సమీపంలోని నీటి కుంట వద్ద కంపచెట్లను జెసిబి సాయంతో తొలగించి ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లోని మండపాలల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను మూడు రోజుల తరువాత తప్పకుండా నిమజ్జనం చేయాలని ఎస్ఐ కమిటీ నిర్వాహకులకు తెలియచేశారు. యాడికి, రాయలచెరువు, పెద్దపేట, వేములపాడు, చందన, లక్షుంపల్లి, తదితర గ్రామా ల్లోని ప్రజలు యాడికి గ్రామ శివారులోని మోడల్ స్కూల్ సమీపంలోని నీటి కుంటలో వినాయక నిమజ్జనం చేయా ల్సిందిగా ఎస్ఐ సూచి ంచా రు. మండలంలోని వినా యక కమిటీ సభ్యులు, భక్తు లు, ప్రజలు తమకు సహకరించాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రామాంజినేయులు పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్న ఎస్ఐ, ఎఎస్ఐలు

## ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి

పుట్లూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని జిసిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు బావిలో పడి తెలుగుదేశంపార్టీ నాయకులు నారాయణరెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి (75) అనే వృద్ధుడు మృతి చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు లక్ష్మిరెడ్డి దినచర్యలో భాగంగా పొలంలో పనులు చేయడానికి వెళ్లి తన ఒంటిపై వున్న చొక్కా పంచను విప్పి వ్యవసాయ బావి సమీపంలో వున్న చెట్టుపై వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి తీవ్రగా యాలై బావిలో పడి మృతి చెందారు. నారాయణరెడ్డి కుమారులు తన తాతయ్యకు అల్పాహారం తీసుకెళ్లి పొలంలో ఎంత వెతికినా లక్ష్మిరెడ్డి కనిపించకపోవడంతో చెట్టుకు చొక్కా పంచ కనబడడంతో అక్కడకు వెళ్లి చూడగా బావిలోని నీటిలో చెప్పులు కనిపించాయి. వెంటనే తన తండ్రి నారాయణరెడ్డికి సమాచారం ఇవ్వడంతో బావిలోకి దూకి లక్ష్మిరెడ్డి మృతదేహాన్ని బయటకు తీసుకొ చ్చారు. తండ్రి మృతదేహాన్ని చూసి కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతి చెందిన లక్ష్మిరెడ్డి

## చంద్రబాబునాయుడుకు మద్దతుగా టిడిపి నాయకుల దీక్ష

యల్లనూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల శింగనమలలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం మౌనదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో యల్లనూరు మండల తేదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపడం ఏమాత్రం సమంజసంకాదన్నారు. మఖ్యంగా కడిగిన ముత్యంగా బయటకు వచ్చి చంద్రబాబునాయుడు ప్రజల పక్షాన పోరాటం చేయడం తథ్యమన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్ర నాయుడు, మండల కన్వీ నర్ దొడ్లో రామాంజి నే యులు, సర్పంచుకు ళ్లా యప్పనాయుడు, రామ కృష్ణారెడ్డి, సదాశివరెడ్డి, శరత్‌కుమార్‌నాయుడు, వెూహాన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న టిడిపి నాయకులు

## అగాపే ఆశ్రమంలో దుస్తులు పంపిణీ

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని కమల పాడురోడ్డు, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే వృద్ధాశ్రమంలో ఆదివారం దూదే కాంతమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుమారుడు దూదే జనార్ధన్ ఆశ్రమంలోని వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా వృద్ధులకు పంచలు, చీరలతో పాటు మిఠాయిలు, పండ్లు, పలహారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు భార్య సావిత్రి, కుమార్తె మౌనిక, అల్లుడు ప్రభుఓం, కుమారుడు మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమంలో దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## బాధితున్ని పరామర్శించిన జె.సి

పుట్లూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని సూరేపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం తేదేపా నాయకుడు రామాంజనేయచౌదరికి చెందిన 200 అరటిగెలలను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేసిన విషయం తెలిసిందే. కాగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిప ల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం సూరేపల్లి గ్రామానికి చేరుకుని బాధితున్ని పరామర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, కులశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రవికుమార్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రంగయ్య, గోవర్ధన్‌రాజు, ప్రసాద్‌నాయుడు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నరికివేసిన అరటిపంటను పరిశీలిస్తున్న జె.సి

## మండలాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



వైద్యసిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా వైద్యాధికారి భ్రమరాంబికాదేవి

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రం యాడికి-3ను ఆదివారం జిల్లా వైద్యాధికారి భ్రమరాంబికాదేవి సందర్శించారు. రా ష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఆమె అందించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ రికార్డులను ఆమె పరిశీలించారు. ఇప్పటికే వాలంటీర్లు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు త్వరలోనే వైద్య సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీరామ్, పరమేష్, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

